# భారతి

రచన:

శ్రీ ఎ. వెంకటరత్నం

"కౌసల్యా సుప్రజారామ పూర్వా సంధ్యా ప్రవర్తతే ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవమాహ్నికమ్" అంటూ రేడియోలో సుప్రభాతమ్ వినపడగానే భారతి నిద్రలేచుట కుపక్రమించింది. సుప్రభాతమ్ చదువుతూ మేడమెట్లు దిగుతుండగా అపరచిత వ్యక్తిలోపలికి వచ్చి దిక్కులు చూస్తున్నాడు.

ఎవరుకావాలండీ? అని "భారతి" అతని ముందర నిలబడింది. "సారధి" తలపైకెత్తి మీ అమ్మగారున్నారండీ అని అడిగేడు.

అమ్మా! నీకోసం ఎవరో వచ్చేరు చూడమ్మ అని తన దినచర్యకు నాంధి పలికి బాత్‌రూమ్ వేపు నడిచింది.

"సుభద్రమ్మ" వంట గదిలోంచి వస్తు "సారధి"ని చూసి తన్నుతాను నమ్మలేక పోయింది. ఒక అడుగులో ఒచ్చి సారధిని వాటేసుకుని తమ్ముడూ! ఎన్నాళ్ళకు వచ్చేవురా? మనం ఈ జన్మలో కలుస్తామని కలలో కూడా తలంచలేదు. ఈ అక్క బ్రతికే ఉందని వచ్చేవు అని బోరున ఏడ్చింది.

అక్కా! అలాంటి మాట్లాడాకక్కా! నాతప్పు క్షమించు, నిన్ను అనవసరంగా భాదలు పెట్టి, తెలిసీ తెలియని ఆవేదనతో మాట్లాడి దూరంచేసుకున్నానక్కా! నేను దురదృష్టవంతుడుని అక్కా!

భారతి ముఖం తుడుచుకుంటూ మధ్య వరండాలోకి వచ్చింది. వీరి సంభాషణ విని ఆశ్చర్య చకితురాలైంది. ఏమి అర్ధంకాక చూస్తూ ఉండి పోయింది.

అమ్మ! భారతీ! ఇలారామ్మ! ఇదిగో మీ మామయ్య వచ్చేడు తల్లి! అలా చూస్తున్నా వేంటమ్మా.

భారతికి మామయ్య మాట చెప్పగానే ఒళ్ళు మండి పోయింది. తల్లిమాట కాదనక అతని ఎదుటకు వచ్చింది. కానీ మాట్లాడలేదు.

మంతుడూ, శ్రమకోర్చి బాగా పనిచేసేవాడై సమాజానికి ఉపయోగ పడాలంటే తలితండ్రులు బిడ్డకు చక్కని శిక్షణ ఇవ్వాలి, ఆ బిడ్డను ఎట్లా పెంచి పెద్ద చెయ్యాలో, ఆ సమస్యలు, భార్యాభర్తల సంయుక్త సమావేశాలలో చర్చకు వస్తాయి.

సారధి తప్పుచేసిన వాడిలా సిగ్గుపడి, భారతీ! నామీద కోపమేనా! నన్ను క్షమించు భారతీ! ఏదో చిన్నతనంలో చేసిన తప్పు ఇంతవరకూ నన్ను భాదిస్తున్నది నాతప్పుకు నేనే అసహ్యించు కొంటున్నాను. నన్ను క్షమించు భారతీ ప్రాధేయపడ్డాడు.

భారతికి మాటలురాక మూగవానిలా తనరూమ్ వేపు వెళ్ళిపోయింది.

భోజనాలు ముగించి అక్క తమ్ముడు కష్ట సుఖాలు చెప్పుకుంటున్నారు.

భారతి పడకగదిలో పడుకొని తల్లి చెప్పిన మాటలు నెమరు వేసుకుంటున్నది.

"రఘురామయ్యగారికి ఇద్దరు పిల్లలు, పెద్దది సుబద్ర, కుర్రవాడు సారధి, వాళ్ళను అతిగారాభంగా పెంచి పెద్ద వాళ్ళను చేసి పెద్దచదువులు చెప్పించాలని కలలు గంటున్నారు.

అనుకోకుండా రామలక్ష్మికి జబ్బుచేసింది. ఆఖరు గడియల్లో రాజ్యలక్ష్మి పిల్లలిద్దర్ని భర్తకు అప్పగించి వారికి ఎటువంటి లోటు రాకుండ చూడమని కన్ను మూసింది.

రఘురామయ్య ఆ పసికందులను పెంచి బడిలో వేసెడు. సుభద్ర ఐదవ తరగతి చదువుతున్నది, సారధి 4 వ తరగతి చదువుతున్నాడు.

ఆయనకు వయస్సు మళ్ళింది. రోజు రోజుకి గుండె భాద ఎక్కువయింది. భార్యకు ఇచ్చిన మాట నిలబెట్టకుండ తానుకూడా కన్ను మూసే రోజులు దగ్గరపడుతున్నదని విచారిస్తు మంచంపట్టేడు.

'వీరన్న' అనే నౌకరు వారి ఇంటిని కాపాడుకొంటూ నమ్మకమైన సేవకుడుగా ఉంటున్నాడు. ఒకరోజు రఘురామయ్యకు గుండెభాద ఎక్కువయింది.

వీరన్న! అమ్మగారి కోరిక తీర్చకుండా నేను కూడా కన్ను మూస్తానేమో కనక నీవు పిల్లల్ని కాపాడి వాళ్ళకి మంచి చదువులు చెప్పించు అమ్మగారికి ఆత్మశాంతి కలుగుతుంది. అంటుండగానే నొప్పి ఎక్కువయింది. మరి మాట్లాడలేక పోయాడు.

బాబుగారూ! అలాంటి మాట్లాడకండి బాబూ మీకు నిచ్చముగా నయమౌతాది. తప్పకుండా మీ పిల్లల్ని అమ్మగారు చెప్పినట్లు చదివింతురు గాని బాబయ్యా.

లేదు వీరన్న! లేదు నాకా అదృష్టంలేదు, నీ బంగారు కొడలకి అన్యాయం చేస్తున్నాను, అంటూ కన్ను

మానేడు, ఇంటి యజమాని. ఆరోజు నుంచి నౌకరు వాళ్ళను కంటికి రెప్పలానే కాపాడుకొంటూ ఆచిన్ని మనస్సులకు బాధంటే ఏంటో తెలియకుండా పెంచి పెద్ద వాళ్ళను చేసేడు అప్పటికి సుభద్రకు 13 సంవత్సరాలయింది. సారధికి 10 సంవత్సరం.

వీరన్న కూడ ముసలివాడయి పోతున్నాడు. అందుకు సుభద్రకు మంచి సంభందం చూసి పెళ్ళిచేసి అత్తవారింటికి పంపేడు. సారధి కూడ అక్కతో వెళ్ళి పోయేడు.

సారధి హైస్కూలు చదువు పూర్తి చేసి కాలేజీలో జాయిన్ అవడానికి "మురళీ" ప్రయత్నాలు చేస్తున్నాడు (సుభద్రభర్త)

సుభద్రమ్మకు కూతురు పుట్టింది. భారతికి 5 సంవత్సరాలువచ్చేయి. తన తమ్ముడుని మంచి చదువులుచెప్పించి భారతి నిచ్చి పెళ్ళి చేయాలని ఆ దంపతులు మురిసి పోతున్నారు.

ఆ రోజు రాత్రి 8 గం॥ అయిన సారధి ఇంటికి రాలేదు. సుభద్రమ్మ ఎదురు చూస్తున్నది. 10 గం॥ వేళకి తమ్ముడు మత్తుగా త్రాగి వచ్చేడు సుభద్ర తలుపు తెరవటంతో అక్క మీద విరుచుకు పడ్డాడు. ఆమె జరిగినది చూసి ఆశ్చర్యపోయి కోపంతో సారధి చెంప చెళ్ళు మనిపించింది.

తాగిన మైకంలో సారధి కోపం పట్టలేక ఛీ... ఈ కొంపలో ఒక్క క్షణంకూడా ఉండకూడదు. స్వేచ్ఛ అంటూ ఈ కొంపంలో లేదు అని వాగేదోదో నోటికి వచ్చిన మాటాలు ఆడి రాత్రికి రాత్రి చెప్పకుండా పారిపోయేడు.

ఛీ! దుర్మార్గుడు అమ్మను అన్ని ఇబ్బందులు పెట్టిన మహానుభావుడు మళ్ళి సిగ్గులేక ఏలా వచ్చెడో అని మామయ్యా మీద అసహ్యంచు కుంది.

భారతి కాలేజీకి వెళ్ళి పోయింది. హల్లో! "గుడ్ మార్నింగ్ భారతీ!

గుడ్ మార్నింగ్.

భారతీ!...ఇంత ఆలస్యంగా వచ్చేవేం, అదేంటి భారతీ ఎప్పుడూ చిరునవ్వు చిందే ముఖం ఈ రోజు వాడిపోయింది. ఏం కోపం వచ్చిందా భారతీ!

లేదు రఘు! మా ఇంటికి ఈ రోజు ఒక వ్యక్తి వచ్చేడు. అని బుంగలాల మూతి ముడిచింది.

అదేంటి బాధలే అంత చికాకు పడుతున్నావు. అసలేం జరిగిందో నాతో చెప్పకుండా! అబ్బో! అమ్మాయి గారికి ఆగ్రహం ఒచ్చినట్లుది.

ఫో......రఘు ఎప్పుడు ఇలాగే ఏడిపిస్తావు, అసలేం జరిగిందో వింటే నువ్వే బాధపడతావు.

అయితే ఏంజరిగిందో తొందరగా చెప్ప కూడదు.

రఘు......ఈరోజు మా ఇంటికి చిన్నప్పుడు ఎప్పుడో మా ఇల్లు వదలి వెళ్ళిపోయిన మామయ్య మళ్ళి తిరిగి వచ్చేడు అతనికి, నన్నిచ్చి మా అమ్మ పెళ్ళి చేస్తుందిట, రఘూ నిన్ను వదలినేను ఒక్కక్షణం కూడా ఉండలేను. ఈ విషయం అమ్మతో అప్పుడే చెప్పవలసింది. ఇంతమట్టుకు అవకపోను రఘు ఏలా తప్పించుకోవాలో నాకు అర్థం కావటంలేదు. అని కంట నీరుకార్చింది.

ఓహో......అదేనా! భారతీ! మీ మామయ్య అంటే సారధికదూ.

అవును......అయినా నీ కెలా తెలుసు రఘు నన్నెందుకు మోసం చేస్తావు. నన్ను నీదగ్గరనుంచి దూరం చేయకు రఘు అని పసిపిల్లలా ఏడ్చింది.

భారతిని దగ్గరగా తీసుకొని లేదు! భారతీ సారధి నా ప్రాణమిత్రుడు కనక అతనికి ఈ చిన్న సహాయం చేయక తప్పదు. భారతీ.

రఘూ అయితే నన్నెందుకు ప్రేమించేవు, ఇదేనా నాకు ప్రాయశ్చిత్తం ఛి... మొగవాళ్ళను నమ్మ కూడదు ఆడవాళ్లు మీదృష్టిలో ఆటబొమ్మల్లాకనబడతారు. రఘూ ఇదే ఆఖరి సారిగా అడుగుతున్నాను. నిన్ను తప్ప ఎవరినీ చేసుకోను లేకపోతే ఈ భారతి నీకు ఈ జన్మలో కనిపించదు రఘు కనిపించదు.

లేదు భారతి! నామాటవిను లోకంలో ఒకరికొరకు తెలియకుండా ప్రేమించు కుంటూరు. కానీ భగవంతుడు నిర్ణయించిన దానికి తిరుగులేదు, అయినా వివాహం అంటే నూరేళ్ళ జీవితం భారతీ! జరిగింది అంతా ఒక రకంగా మరిచిపో సారధిని వివాహంచేసుకోమను బాగా ఆలోచించే ఈనిర్ణయానికి వచ్చేను.

భారతీ! సారది ఇంట్లోంచి వెళ్ళిపోయిన తర్వాత చాలాకష్టాలు ఎదుర్కొని చివరకు కాలేజీలో జాయిన్ అయి స్కాలర్ షిప్ తోమంచివిద్యార్థి అనిపించుకొంటూ మెడికల్ వరకు చదువుకున్నాడు.

ఫస్టుయిర్ లో సారధికి రఘుతో పరిచయం మయింది 'సారధి' నీకభ్యంతరం లేకపోతే మనం ఇద్దరం కలసి ఒకే హాస్టల్లో ఉందాంరా! సరేనా! అన్నాడు.

అంతేగా రఘు తప్పకుండా. ఒకరోజు సాయంత్రం డాబామీద కూర్చొని సారధి ఆలోచిస్తున్నాడు.

రఘు ఒచ్చి ంరా! సారధి అలాగున్నవు? అబ్బే ఏంలేదురా! అని చిరునవ్వు బలవంతంగా పెదవుల మీద విరిచేడు.

లేదురా! ఎప్పుడూ ఆలోచిస్తావు ఒక్కనాడు కూడా నాతో చెప్పవు, అసలునీకు ఎవరూ లేరా? ఎందుకు ఇలా ఒంటరిగా వచ్చేసావు.

అబ్బే ఏంలేదు రఘు ఊహూ...ఈరోజు చెప్పక పోతే నేను ఒప్పుకోను. చెప్పితీరాలి అని మొండిపట్టు పట్టేడు.

అయితే చెప్పక తప్పదన్న మాట అని జరిగిన విషయం అంతా పూర్తిచేసి కన్నీటి బిందువులు చెక్కిళ్ళ గుండా జారవిడిచేడు.

ఎందుకు సారధి అలా ఏడుస్తావు. అసలు మీ అక్క పేరు ఏంటో చెప్పరా నేను తప్పకుండా వెతుకుతాను.

మా అక్క పేరు సుభద్ర కూతురు పేరు భారతి. భారతి ఈ పాటికి ఎదిగే ఉంటుంది మా అక్క బావ, భారతి నిచ్చి పెళ్ళిచేయాలని కలలుగనే వారు, ఆమె ఆశలన్ని వడియాశలు చేసి దూరమయ్యేను రఘు.

సారధి సుభద్ర త్తయ్యే నీకు అక్కవు తుందా, అయితే భారతి నాకు మేన కోడలన్నమాట,

ఏంటి రఘు నువ్వనేది నాకు అర్థంకావటం లేదు. లేదు సారధి! నేను నిజంగా చెప్తున్నాను, మీ అక్క నాకు అత్తయ్య అవుతుంది భారతి కూడా మన కాలేజీ లోనే చదువుతున్నది.

ఈ రోజు సాయంత్రం భారతి వాళ్ళ యింటికి వెళ్లు తప్పకుండా, అడ్రసు ఇస్తాను.

లేదు...రఘూ, నేను ఒంటరిగా వెళ్ళలేను నువ్వు కూడా దయచేసిరా...

క్షమించు సారధి నాకు ఈ రోజు అర్జెంటు పనివుంది నువ్వు వెళ్ళిరా .. భారతి. సారధిని చూస్తే జాలి వేస్తుంది. అన్ని విధలా తెలిసి తెలియని జ్ఞానంలో దూర మయ్యేడు అసలే బాధపడుతున్నాడు పాపం.

ఇంతలో అనుకోకుండా 2 వ ఇయర్లో నాకు జబ్బుచేసింది. భారతి ఆసమయంలో సారధి లేక పోతే ఈ రోజు నీతో మాట్లాడే వాడినికాను. సారధి తన ప్రాణాలను అర్పించి నన్ను మళ్ళీ మనిషిగా మార్చేడు భారతి! అటువంటి త్యాగ మూర్తికి నిన్ను నేను ప్రేమిస్తున్నట్లు చెప్పలేదు. ఎందుకంటావా? అందులో [illegible] డదని తన అక్క ఆశలు నెరవేర్చాలని సా[illegible]కి ఈ విషయం చెప్పలేదు. నన్ను క్షమించి, నన్ను మరిచిపో భారతి! ఈ ఒక్క విషయంలో నీకోరిక నెరవేర్చి సారిధిని వివాహంచేసుకో భారతి, బ్రతిమాలేడు రఘూ.

అయితే రఘూ అన్ని తెలిసి కూడా మామయ్యను ఇంటికిపంపించింది నువ్వేనన్నమాట, కనీసంనాతో ఒక్క సారైనా చెప్పలేక పోయావా! లేదు భారతీ! ఈవిషయం తెలియ కూడదనుకున్నాను. రేపే కాకినాడ వెళిపోతు న్నాను. నన్ను మరచిపోయి 'సారిధి'ని పెళ్ళిచేసుకో అని ఇంటి ముఖం పట్టేడు.

* *

భారతి ఇంటికి వచ్చి సారధి వేపు కొరకొర చూస్తూ మేడ మీదకి వెళ్ళి పోయింది.

సుభద్రమ్మ కాఫీ పట్టుకొని అమ్మ భారతీ! ఆదేంటే మామయ్య నీకోసం ఎంత సేపట్నుంచీ చూస్తున్నాడు తల్లి రా అమ్మ! వెళ్ళి మాట్లాడు. అప్పుడే ఇంత సిగ్గేంటి తల్లీ! రేపోమాపో పెళ్ళి చేసుకో బోతున్నావు కదా!

అమ్మ! అలాంటి మాటాడకమ్మ! నేనుబావను తప్ప ఇంకెవరినీ చేసుకోను.

భారతీ!......ఏంటీ నువ్వంటున్నది.

అక్క! నువ్వు ఊరుకో...దానిమన స్తత్వం తెలిసి కాని మాట్లాడాలి.

భారతీ!...భారతీ!...అంటూ మేడ మీదకు వచ్చిన సారధి భారతిని చూస్తు ఆశ్చర్య పోయేడు.

భారతి విచారంగా కూర్చొని శూన్యంలోకి చూస్తూ శోక దేవతలా విలపిస్తున్నది.

కొద్ది సేపట్లో తేరుకొని భారతీ! ఎందుకేడుస్తున్నావు, ఏంజరిగింది. చెప్పు భారతీ అని భారతిని సమీపించేడు.

ఏంలేదు మామా అని కంటినీరు తుడుచుకుంది. లేదు .. భారతీ! నువ్వేదో నాదగ్గర దాస్తున్నావు. చెప్పు...నువ్వు ఎవరినైనా ప్రేమించేవా! నన్ను పెళ్ళి చేసుకోవడం ఇష్టంలేదా! చెప్పు భారతీ! నువ్వు ఎవ్వరి నైనా ప్రేమించి నట్లేయితే తప్పకుండా అతనికి నిన్ను ఇచ్చి పెళ్ళి చేస్తాను నాతో చెప్పు భారతీ మరే ఫరావ లేదు.

రఘూ భావను ప్రేమించేను, అతనిని తప్ప ఇంకెవరిని చేసుకోలేను మామయ్య కానీ ఇప్పుడు అది సమస్యగా మారి పోయింది.

'చిన్నప్పటినుంచి అమ్మ నన్ను పెంచి పెద్దదాన్ని చేసి ఆమె ఆశలన్ని నామీదే నిలుపుకుంది. వయస్సు వచ్చిందగ్గర నుంచి రఘూకి తప్ప ఇంకెవ్వరికి మనస్సు ఇవ్వలేదు, ప్రాణాలకు ప్రాణాలు అర్పించి తన ఆశలన్ని దారపోసి ఇద్దరి ప్రేమికులను కలపడానికి ప్రయత్నిస్తున్న ఒక మంచి వ్యక్తిని పెళ్ళి చేసుకోవాలి మామయ్యా, ఈ సమస్యతో నామనస్సు బరువెక్కిపోయి కంటి నుండి అశ్రువులు కార్చటం తప్ప ఈ భారతి చెయ్య వలసింది ఏంలేదు మామయ్య ముఖాన్ని దోసిట్లో పెట్టి వెక్కి వెక్కి, ఏడ్చింది.

భారతీ! నువ్వు బాధపడకు, నీ పెళ్ళి నేనుజరిపిస్తాను. పెళ్ళంటే ఏంటో తోసి వేసుకునే గొలుసులాంటి కాదు

నూరేళ్ళ జీవితంలాంటిది. ఇప్పుడు అమ్మ ఆశలకోసం నీ జీవితాన్ని పాడుచేసుకోవు, అమ్మఆశలకు అనుగుణంగా నన్ను పెళ్ళిచేసుకున్నా మనదాంపత్య జీవితం సుఖాంతంగా గడవదు, అందుకు రఘూనే చేసుకో భారతీ! మీ అనురాగ బంధం ఎవరూ విడదీయలేరు, కానీ భగవంతుడు ఇదివరకే మీ ఇద్దరికి కూర్చేడు, ఇప్పుడు ఎన్ని విధలుగానయనా విడదీయలేం భారతీ!

మామయ్యా! అమ్మ ఈ పెళ్ళికి అంగీకరించదు, ఫర్వాలేదు భారతీ నేను ఒప్పిస్తాను అంటూ మేడ మెట్లు గేడు.

ఎదురుగుండా రఘు చిరునవ్వు నవ్వుతూ నిల్చున్నాడు వాళ్లో రఘూ సమయానికి వచ్చేవు ఆ భాధ్యత కూడా నామీద పడకుండా.

అదేంటి సారధి! రేపు నాపెళ్ళి అన్నావుకదూ! అదే రఘూ! అందుకే అంటున్నాను, సమయానికి పచ్చేవు పద మేడ-మీదకి తొందరగా రా...... పెళ్ళి కూతుర్ని చూద్దువుగాని అని మేడమీదకు తీసుకొని వెళ్ళేడు.

సారధి, భారతి చేతిని రఘుచేతిలో కలుపుతూ ఆనంద భాష్పాలు రాల్చేడు.

రఘూ, భారతి, వంగి నమస్కరించేరు, సుభద్రమ్మ దగ్గరకు వెళ్తున్నారు.

సారధి వాళ్ళను దీవిస్తూ... నూతన దంపతులను చూస్తు ఉండి పోయేడు.

(18వ పేజీ తరువాయి)

జరుపను ద్యమించడం చిత్రపరిశ్రమలో నవోదయానికి నాందిగానే మనం భావించాలి, రాయలసీమ డిస్ట్రిబ్యూటర్‌లో ప్రముఖుడైన శ్రీ ఎమ్. నారాయణరెడ్డి, యీ పూనికకు కారకుడు. ఆయనకు యీ సంస్థలో అన్ని విషయాలలోనూ ప్రమేయమున్నది.

వీరు శ్రీ సంగీతం శ్రీనివాసరావును దర్శకునిగా నిర్ణయించారు. 'సంస్కార' కన్నడ చిత్రం దర్శకత్వం నెరపి ఆయన యావద్భారత ఖ్యాతి గాంచాడు. పోస్టల్ ఆడిట్‌లో ఉద్యోగిగాయున్న యీ మేధావికి శ్రీ కె. ఎం. రెడ్డి సినిమా పరిశ్రమలో ప్రవేశించేటట్టు చేశారు ఆయన వద్దనే అసోసియేట్ డైరెక్టర్‌గా పది సంవత్సరాలపైన పనిచేశారు శ్రీ శ్రీనివాసరావు.

ఈ చిత్రానికి రచయిత శ్రీ పింగళి నాగేంద్రరావు అకుంఠిత దీక్షతో పనిచేసి ఆయన స్క్రిప్టు పని పూర్తి చేశారు. మార్చి నెలనుంచి షూటింగు ప్రారంభమవుతుంది. సంగీత దర్శకుడు: ఎస్. రాజేశ్వరరావు. కళా దర్శకుడు, తోట వెంకటేశ్వరరావు.

ఈ చిత్రంలో యిద్దరు నాయక పాత్రధారులను నూతనంగా పరిచయం చేయబోతున్నారు. ఇతర ప్రధాన పాత్రలకు సిద్ధహస్తులైన పేరుమోసిన ప్రజ్ఞావంతులను నియోగించాలని నిర్మాతల సంకల్పం.



లక్ష్మీ కళా చిత్ర 'రైతు బిడ్డ' చిత్ర నిర్మాతలు శ్రీ కోట వెంకట్రామయ్య, శ్రీ మేడా వెంకటరమణమూర్తి గార్ల మధ్య దర్శకుడు శ్రీ బి. ఎ. సుబ్బారావు